విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఉడకని గోరుముద్ద...

- అన్నం పారవేసి పస్తులున్న విద్యార్థినులు
- వి. కోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వంట మనిషి నిర్వాకంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం...

విశాలాంధ్ర - వి.కోట : మండల కేంద్రమైన వి. కోట లోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉడకని మధ్యాహ్న భోజనం(జగనన్న గోరుముద్ద) ను విద్యార్థినులు చెత్త కుప్పలో పారబోసి పస్తులుండాల్సి వచ్చింది. వివరాల్లోకి పాఠశాలలో గత పదహైదు సంవత్సరాలుగా ఉన్న వంట మనిషి ని తొలగించి కొత్త వంట మనిషి ని నియమించారు. అయితే ఆరు వందల మంది విద్యార్థినులు ఉన్న పాఠశాల లో ఇంతవరకు ఎలాంటి సమస్యలు లేకుండా కొనసాగిన గోరుముద్ద వంట మనిషి ని ఎందుకు మార్చాల్సివచ్చిందో...? పోనీ ఆరు వందల మంది విద్యార్థులకు వంట చేసేందుకు నియమించుకున్న అధికారులు వారి సామర్థ్యం గురించి ఏమాత్రం అవగాహన లేకుండా నియమించుకోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు ఉడకని పచ్చి అన్నం తినకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందనుకోవచ్చు. ఒక వేళ ఆకలి తట్టుకోలేక ఆ ఉడకని అన్నం తినేసి ఉంటే విద్యార్థులకు జీర్ణం కాక వాంతులు, విరేచ నాలు లాంటివి సంభవించి ఉంటే దాదాపు 600 మంది విద్యార్థుల పరిస్థితి ఏంటని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం లో పర్యవేక్షణ లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పటిష్ట పరిచేందుకుఅనేక పథకాల ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే క్షేత్రస్థాయిలో వాటిని అమలు పరచాల్సిన అధికారులు వాటిని నీరు గారు స్తున్న తీరు పై సమగ్ర విచారణ జరిపించాలని సంబంధిత అధికారుల పై చర్యలకు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పరిపాలనాధికారి స్వయంగా పాఠశాల కు చేరుకొని విచారణ జరపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పలమనేరు - విశాలాంధ్ర : యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్సుడ్ రీసెర్చ్ జూ పార్క్ రోడ్ తిరుపతి వారి సహకారంతో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ప్రజలు ఎవరైనా ఉంటే పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్ లో ఛాన్నా కమల్, కిరణ్, సింగల్ విండో చైర్మన్ రఘు, కౌన్సిలర్లు మున్నా,రాజేష్, బి ఆర్ సి కుమార్, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, కోదండ రామయ్య, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,హైదర్,రవి,హేమంత్, ఆసుపత్రి సూపర్ రెండెంట్ హరి గోపాల్, డాక్టర్ బాలాజీ కల్పన, డాక్టర్ మమత, డాక్టర్ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మెనూప్రకారం భోజనం: ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోలో కెఎం పురం ఉన్నత పాఠశాలలో ఎంపీపీ లతబాలాజీ మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించి తిని రుచిచూశారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. బాగుందని విద్యార్థులు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. నాడు-నేడు కింద 63 లక్షలతో జరుగుతున్న పనులను పరిశీలించరు. త్వరగా స్లాబ్ వేయాలని హెచ్చం ను మండల ఏఈ నాగభూషణం తెలిపారు. పాతదేరా కండిగా లో 16 లక్షలతో జరుగుతున్నా పనులను, అదే విధంగా ఓంటెలవారి పల్లె లో 16 లక్షలతో జరుగుతున్న పనులను పరిశీలించరు. డిఎం పురం పాఠశాలకు 70 మీటర్ల వరకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ఎంపీపీని కోరగా, పాతదేర కండిగాలో విద్యార్థులను గణితంలో ఎంపీపీ లత బాలాజీ ప్రశ్నలు అడగగా చిన్నారులు చక్కగా జవాబు చెప్పారు. భవనాలను త్వరతీగతిన పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట ఎంపీడివో మోహన్ మురళి, ఎంఈవొ విజయ్ కుమార్, హెచ్చం నమశివాయ, శ్రీనివాసులు, రాబర్ట్, సర్పంచ్ ధనశేఖర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సమక్షంలో ముస్లిం మైనార్టీల ప్రమాణస్వీకారం కార్యక్రమనికి హాజరైన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ టీడీపీ విజయానికి యల్ల వేళల్లా కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంట్ముస్లింమైనార్టీసెల్ఆర్గనైజింగ్సెక్రటరీకె.సందని తెలియజేశారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని ఎస్ ఎస్ కొండ కళ్యాణ మండపంలో గురువారం చిత్తూర్ ఇండియన్ బ్యాంక్ ఎల్ డి ఎం జోనల్ డైరెక్టర్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సమావేశంలో ఎల్‌డిఎం జోనల్ డైరెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల యందు ఎలాంటి అవినీతులు జరగకుండా బ్యాంకు మేనేజర్లకు సిబ్బందికి సూచనలు ఇచ్చారు మండలంలోని సంఘమిత్ర లు సీసీలు ప్రజలు వంద మందికి పైగా పాల్గొని ఈ సదస్సును జయప్రదంచేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అసిస్టెంట్ మేనేజర్ స్వరూప్ కుమార్ ఏపీఎం చిరంజీవి డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో సినీహీరో సందడి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: పట్టణంలోని ఎస్ వి సినిమాస్ బాలాజీ థియేటర్ నందు శుక్రవారం జెట్టి సినీ హీరో మాన్యం కృష్ణ సందడి చేశారు .బంగారుపాళ్యం మండలంలోని మాధవ నగర్ గ్రామానికి చెందిన మాన్యం మురళీకృష్ణ హీరోగా నటించిన మొదటి చిత్రం జెట్టి విడుదల సందర్భంగా సొంత పట్టణమైన బంగారుపాళ్యం కు విచ్చేసి అభిమానుల మధ్య హీరో సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఘనమైన స్వాగతం పలికారు. మరెన్నో చిత్రాలలో నటించి చిత్ర సీమలో మరింత గుర్తింపును తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలించండి

మాజీ ఎమ్మెల్యే హేమలత

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హేమలత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకుతూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి బలపరచాలని సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ,మాజీ ఎమ్మెల్యే .హేమలత మరియు కుమార్తె హెలెన్ హేమలత ఆధ్వ ర్యంలో ఈరోజు నారాయణవనం మండలం అరణ్యం కండ్రిగ మరియు వేత్తలతడుకు పంచాయా తిలో నారాయణవనం మండల మాజీ అధ్య క్షుడు గిరిబాబు,బలరాం నాయుడు కుమారుడు బాలచంద్ర నాయుడు కీలగరం సర్పంచ్ షణ్ముగాం, మాజీ కుమార్,మునివేలు, పొట్టభ, వాసుదేవ, చిన్న, మని, వెంకటేష్, ముత్తు, కుమరేష్, ఏకంబరం, నాయకులు,కార్యకర్తల ఆధ్వ ర్యంలో, పట్టబద్రులకు నమూనా పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాపర్లు చేదించిన పోలీస్



విశాలాంధ్ర -ఎస్ఆర్ పురం: ఎస్సై షేక్షావలి కథనం మేరకు తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా పల్లిపట్టు తాలూకా అత్తి మంజరి పేట కాలనీకి చెందిన జయ కుమార్ వయసు 30, తమిళనాడు రాష్ట్రం పల్లి తాలూకా కోటి వలస గ్రామానికి చెందిన హేమ సన్నాఫ్ శేఖర్ వయసు 23, హేమాను పలుమార్లు జయకుమార్ ప్రేమించమని వేధిం పులు గురి చేసేవాడు. హేమ కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించి పల్లిపట్టు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తీరు మారని జై కుమార్ శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయానికి పల్లిపట్టు లో బస్ కోసం నిరీక్షిస్తుండగా ఎపి16ఎపి 8383 కారు వాహనములో బెదిరించి బలవంతంగా కిడ్నాప్ చేసి పారిపోతుండగా సమాచారం అందుకున్న శ్రీ రంగరాజపురం మండలం ఎస్సై షేక్షావలి కారును వెంబడించి ఛేదించి కార్ డ్రైవర్ రమేష్, జై కుమార్, ను వెంకటాపురం పంచాయతీ పొదలపల్లి గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారి లో ఉన్నట్టు సమాచారం. పట్టుపడ్డ వారిని తమిళనాడు పల్లిపట్టు పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై షేక్షావల్లి తెలిపారు. స్థానికులు ఎస్ఐ షేక్షావల్లి నీ అభినందించారు.

మహిళ వేషంలో వ్యక్తి సంచారం.. భయాందోళనలో స్థానికులు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని వెజ్జుపల్లి అరుంధతి వాడ పరిధి అటవీ ప్రాంతంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు మహిళ వేషంలో సంచరిస్తున్నారని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పశువుల మేతకు వెళ్లిన ఓ మహిళ గుర్తుతెలియని మహిళ వేషంలో ఉన్న వ్యక్తితో పాటు ఇద్దరు విద్యార్థులకు నోటికి బట్టలు కుక్కి ఆ విద్యార్థుల పాదాలను భయానికి తాళలేక భూమిపై తన్నుతున్న ఘటనను చూసి భయాందోళన చెంది గ్రామం వైపుగా పడుతూ.. లేస్తూ కేకలు వేసింది. స్థానికులు ఆమె అరుపులు విని అడవికి పరుగులు తీసిన ఈ ఘటనపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు..ఈ ఘటనపై వెంటనే స్పందించిన జిల్లా పోలీసు యంత్రాంగం, ఈస్ట్ సీఐ మద్దయ్యాచారి,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రావు ఎక్కడికక్కడ అప్రమతం చేస్తూ,తనిఖీలతో హెచ్చరికలు జారీ చేస్తూ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలంలో పరిశీలిస్తున్నారు.

ఆసుపత్రి కార్మికులకు 549 జీఓప్రకారం జీతాలుచెల్లించాలి :ఎఐటియుసి

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, అపోలో హాస్పిటల్ నందు పనిచేయు కార్మికులకు పీఎఫ్, ఈ ఎస్ ఐ కల్పిస్తూ, ప్రభుత్వ జీవో.549 ప్రకారం 16000 వేతనాలు చెల్లించాలను ఏఐటీయూసీ డిమాండ్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం చిత్తూరు జిల్లా అపోలో ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ విసిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరిచంద్ర ఆధ్వర్యంలో వినతిపత్రంఅందజేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య ఏఐటిసి గౌరవ అధ్యక్షులు గోపీనాథ్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షు లు వెంకటేష్ మాట్లాడుతూ పారిశుద్ధ, సెక్యూరిటీ సిబ్బందికి ప్రభుత్వ జీవో .549 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఏరియా హాస్పిటల్స్, పిహెచ్‌సిలకు సంబంధించిన కాంట్రాక్టర్లు మాత్రం శానిటేషన్ కార్మికులకు10వేలు,సెక్యూరిటీ గార్డులకు ఎనిమిది నుంచి తొమ్మిది వేలు మాత్రం చెల్లిస్తున్నారనీ ఆవేదన చెందారు. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా కార్మిక వర్గానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయ కులు రమాదేవి, గోపి ,మని, రఘు, సత్యమూర్తి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, నాయకులు శంకర్, దామోదర్‌రెడ్డి,రాజారాం, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

న్యాయం అడిగిన బీసీ నాయకులపై ఎస్సీ,ఎస్టీ అక్రమకేసులు బనాయించడం అన్యాయం

- చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : పుత్తూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా కాళహస్తి మండలం రామాపురం గ్రామంలోసచివాలయంలోపనిచేస్తున్నటువంటి వాలంటర్ అదే గ్రామానికి చెందిన చంద్రిక అనే మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని చంద్రిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన తర్వాత ఎటువంటి న్యాయం జరగకపోగా తల్లిదండ్రుల తరఫున తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర కార్యదర్శి గురవారెడ్డి మరియు ఇతర బీసీ నాయకులు చంద్రిక తల్లిదండ్రులకు న్యాయం చేయమని చంద్రికను తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించాలని చెప్పి పోలీస్ స్టేషన్లో న్యాయం అడిగితే 14 మంది బీసీ నాయకులుపై ఎస్సీ,ఎస్టీ కేసును బనాయించడం చూస్తా ఉంటే ఈ రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు ఏమి న్యాయం జరుగుతుందో చెప్పాలని చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి డిమాండ్ చేశారు రాష్ట్రంలో మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే జగన్ వస్తాడని చెప్పిన మంత్రిరోజారెడ్డిదీనికి సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6సంవత్సరాల పాప నుండి 60 సంవత్సరాల ముదశలి పై అత్యాచారాలు మానభంగాలు చేస్తా ఉంటే ఈ దిశ పోలీస్ స్టేషన్, దిశ పోలీసులు, దిశ యాప్ దిశా వాహనాలు ఎక్కడికి వెళ్లి దాక్కున్నాయో రోజా రెడ్డి గారు చెప్పవలసిన బాధ్యత ఉంది ఈ ప్రభుత్వంలో బీసీలకు విలువ లేదనేది అనేక కారణాలను చెప్పవచ్చు నిధులు,విధులు అధికారాలు లేని కార్పొరేషన్లు బీసీలకు ఇచ్చి అధికారం, నిధులు విధులు ఉన్నా కార్పొరేషన్లు తమ సామాజిక వర్గమైన రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తుదం చూస్తా ఉంటే ఈ ప్రభుత్వానికి బీసీల మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు కాళహస్తిలో బీసీ నాయకులైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గురవా రెడ్డి మరియు ఇతర బీసీ నాయకులను మీద పెట్టినటువంటి అక్రమ కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని షణ్ముగ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, జిల్లా టీఎన్టియుసి సమన్వయ కార్యదర్శి పండారం మణి రెడ్డి , జిల్లా బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర- సత్యవేడు: పవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి మునిరాజు కోరారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో భవనంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షులు బాలసుబ్రమణ్య అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి పదివేల రూపాయలు ఉచితంగా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అనేక రంగాలకు సంబంధించిన కార్మికులకు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లే భవన నిర్మాణ కార్మికులకు కూడా ఇవ్వాలని ఆయన కోరారు. అసంఘటిత రంగంలోనే అతిపెద్ద భవనిర్మాణరంగమని కార్మికులు తలుచుకుంటే ప్రభుత్వ నైనా దించగలదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని తెలియజేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం తాత్కాలిక కన్వీనర్స్ కమిటీని ఏర్పాటు చేశరు. కన్వీనర్స్ గాబాల సుబ్రహ్మణ్యం,బాబు,శ్రీను,సుధాకర్. తిరుమలై రెడ్డి లను ఏకగ్రీవంగా ఏనుకొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలపైన రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నాలు జయప్రదంచేయండి

విశాలాంధ్ర- తిరుపతి :ఈనెల 10న ఆటో కార్మికుల సమస్యలపైన రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి నిరసన ధర్నాలు జయప్రదం చేయండి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఆటో అండ్ మోటార్ కార్మికులకు మనవి క్రామేడ్స్ ఆటోలు మోటార్‌వాహనాలపై భారీగా జరిమానాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ చలానాలు రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతుల రోడ్లను పక్కాగా వేసి ప్రజలు ప్రాణాలకు రక్షణ కల్పించాలని డీజీలు పెట్రోలు వంటగ్యాస్ విద్యుత్ ఇంటి పన్ను చెత్త పన్ను లు రద్దు చేయాలని ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెంచిన ఫీజులు సి ఎన్ జి గ్యాస్ ధరలను రద్దు చేయాలని డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అందుకోసం తిరుపతి జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెల 10వ తేదీన ఆటో అండ్ మోటార్ కార్మికులు నిరసన ధర్నా చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

వైసీపీ అభ్యర్థిని గెలిపించుకుందాం : మిద్దెల హరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించుకుందామని ఆప్కో మాజీ డైరెక్టరు మిద్దెల హరి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం నగరివీధిలోని సిద్ధార్థ రెసిడెన్సీలో గల మిద్దెల హరి యువసేన కార్యాలయంలో శుక్రవారం రాయలసీమ తూర్పు జిల్లాల పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమంమను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసీపీ పట్టణ మాజీ అధ్యక్షులు కొట్టెడి మధు శేఖర్ మాట్లాడుతూ... మిద్దెల హరి పార్టీ ఆవిర్భావం నుంచి జిల్లా బీసీ విభాగ అధ్యక్షుడిగా 2014 మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ చైర్మన్ అభ్యర్థికి దిక్కు లేనప్పుడు అధిష్ఠానం స్థానిక నాయకత్వం బలవంతంగా నిలబెట్టి రూ.కోట్లు ఖర్చు పెట్టారన్నారు. 2019 ఎన్నికల వరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. పార్టీ కోసం నిలబడితే కనీస గుర్తింపు లేనప్పుడు ఎందుకు పార్టీకి సేవలు అందించాలన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ... 2023 జనవరి వరకు పార్టీ అధిష్ఠానం న్యాయం చేస్తుందని ఆశిస్తామని... లేదంటే రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్కిమ్స్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీకుమార్‌మాట్లాడుతూ నమోదుకు నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున మిద్దెల హరి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కలిగించి మరి ఓటరుగా నమోదు చేయించుట మంచి పరిణామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,విద్యార్థులు,వైసీపీనాయకులు ఇసుకముట్ల బాల, దావాలగిరి, రామచంద్ర, బాబు, నున్న చందు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు తగిన మూల్యం తప్పదు : టిడిపి



విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకట నలో శ్రీకాళహస్తి నియోజక వర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకు తమ పార్టీ నాయకులపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. వాలంటీర్ చంద్ర శేఖర్ బాధితులకు న్యాయం చేయమని కోరిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్ట దం పోలీసుల దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారి గురువా రెడ్డి, గుమ్మడి పూడి దశర థ ఆచారి చక్రాల ఉషాతో పాటు మరో తొమ్మిది మందిపై కేసు పెట్టారని తెలిపారు తాటాకు చప్పుళ్లకు కుందేళ్ళు బెదరవు అన్నట్టు అక్రమ కేసులు పెడితే టిడిపి కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. బాధ్యత కల పౌరుల మీద తప్పుడు కేసులు పెట్టినందుకు పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. బాధితులకు న్యాయం చేయమని అడగడానికి వెళ్లిన వారిని అసభ్యంగా మాట్లాడిన పోలీసు అధికారులపై తాము ప్రైవేట్ కేసులు పెట్టి, పరువునష్టం దావాలు వేస్తామని చెప్పారు. ప్రశ్నించడానికి వెళితే అక్రమ ప్రవేశం అనడం విడ్డూరమని చెప్పారు. ఇప్పటికైనా పోలీసులు తమ తప్పులను సరిదిద్దుకోవాలి సుధాకర్ రెడ్డి కోరారు.

'నవయుగ'చే లైటెనింగ్ కండక్టరు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని రాజగోపురంకు ఏర్పాటు చేయడానికి నవయుగ నిర్మాణ సంస్థ వారు శుక్రవారం లైటెనింగ్ కండక్టరు వితరణగా అందించారు. నవయుగ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రాజగోపురం పునర్నిర్మాణం చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ గోపురానికి లైటెనింగ్ కండక్టరు ఏర్పాటు చేయలేదు. ఇటీవల నవయుగ నిర్మాణ సంస్థ అధినేత విశ్వేశ్వరరావు ముక్కంటి దర్శనం కోసం వచ్చారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు లైటెనింగ్ కండక్టరు విషయం విశ్వేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన విశ్వేశ్వ రరావు ఈ లైటెనింగ్ కండక్టరు పంపారు. ఇందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.

రోడ్డుకు మరమ్మతు చేయండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కొత్తకం డ్రిగ నుంచి కాళంగికి వెళ్లే రోడ్డును మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతు న్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ కారణంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. అధికారులు ఇకనైనా స్పందించి ఈ రోడ్డును బాగు చేయాల్సి ఉంది. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కూడా వారు కోరుతున్నారు.

25న చలో ఢిల్లీ జయప్రదంచేయండి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విద్యారంగ సమస్యలు పరిష్కారం, జాతీయ నూతన విద్యా విధానం రద్దు, దేశంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ తదితర అంశాలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25న తలపెట్టిన చలో పార్లమెంట్ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్వీయూ టెక్నికల్ వింగ్ కార్య దర్శి చంద్రనాయక్‌పిలుపునిచ్చారు. ఈ మేరకుఆయనశ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని అన్నమయ్య భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్ట ప్రకారం 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో ప్రారంభించినా నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ యాక్ట్ బిల్లును తీసుకురావడానికి, నూతన విద్యా విధానం బిల్లును రద్దు తదితర సమస్యల సాధనకై చలో పార్లమెంట్ మార్చ్ కు పిలుపునివ్వటం జరిగిందన్నారు. విద్యార్థులు, యువత, మేధావులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, జమీరుల్లా భాషా, హనుమంత్ రాయ్ , వెంకటేష్ తదిరులు పాల్గొన్నారు.

బీసీలపై కపటప్రేమ : టిడిపి



పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి అమర్నాథరెడ్డి కార్యాలయము నందు రాష్ట్ర బీసీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గౌడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్ధరాత్రి అయ్యన్నపాత్రుడు కుమారుడు ను అరెస్టు చేయడం దారుణం అన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హ యాంలో అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గానికి చెందిన కురబలస్తులైన మాజీ మంత్రి రామచంద్ర రెడ్డి కుమార్తె కురుబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సబితమ్మఇంటిపై సిఐడి పోలీసులు ఉదయం నుండి సోదాలు చేయడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి బీసీల పైన కపట ప్రేమను నటిస్తున్నట్లు ఉందన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్ ఇచ్చిందని ప్రగల్ బాలు పలుకుతున్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని బీసీ లందరూ ఏకతాటి పైకి వచ్చి బంగాళాఖాతంలో కలిపే సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి దాడులను ఈ ప్రభుత్వం నిలుపుదల చేయాలన్నారు

క్యాడ్బరీ డెయిరీ మిల్క్ ఈవెంట్‌లో విద్యార్థినీ,విద్యార్థులు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని శ్రీ ముని నారాయణ జూనియర్,డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం మధ్యప్రదేశ్ ఈవెంట్ ఆర్గనైజింగ్ సంస్థ వారు కళాశాల యాజమాన్యం వి.మహేష్‌తో సంప్రది ంపుల చొరవతో ఈవెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యా పకుల మమేకం,ప్రోత్సాహంతో విద్యార్థినీ, విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఆటను తిలకించి, పోటీల్లో పోటీనీ సమానత్వం తీసుకొన్నారు. వలయకారపు రింగులతో గురి చూసి రుచికరమైన చాక్లెట్ ను బంధించు విధానంలో ప్రత్యేక ప్రదర్శన ఆకట్టుకన్న ప్రతిభ విద్యార్థినీలదే పై చేయిగా కనపడింది. ఈ సందర్భంగా కలశాల యాజమాన్యం వి.మహేష్ మాట్లాడుతూ చదువు సంధ్యలతో పాటు ఆటలు కూడ ముఖ్యం, ఆటలు అనేవి కూడ విదార్థులు వికాశాన్ని ఒకే దానిపై గురిపెట్టేలా ఉన్న ఆటలు ఆడితే పై స్థాయిలో వివిధ రంగాల్లో స్థిర పడే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆటలు ఆడటం వల్ల పోటీతత్వం పెరుగుతుంది. మనిషిలో కాన్ఫిడెన్స్ లెవెల్ పెరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కలశాల అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన కుప్పం మైనార్టీ తెదేపా నాయకులు

విశాలాంధ్ర - కుప్పం : అమరావతిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడును కుప్పం నియోజకవర్గ మైనారిటీ తెలుగు దేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలి పారు. మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ని అరెస్ట్ చేయ డం దారుణం అని, ఆయన అరెస్ట్ ను తీవ్రంగా కండించారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గమైనార్టీ అధ్యక్షులు, కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి గనిఉల్లా, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి నబీ, మునాఫ్, తెదేపా కుప్పంఅసెంబ్లీ ఎలక్షన్ అబ్సార్వర్ కాధర్ భాష తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

ఆర్టీసీ డిపో సమస్యల పరిష్కారంకోసం డిపిటీఓతో చర్చించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - కుప్పం : చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ ఆదేశం మేరకు కుప్పం ఆర్టీసీ డిపో సమస్యలపై చిత్తూరు జిల్లా డిపిటీఓ టి. జితేంద్రనాథ్ రెడ్డి ను కలిసి చర్చించినట్లు కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ డా. సుధీర్ తెలిపారు. లేఖ రూపంలో కుప్పం లోని ఆర్టీసీ డిపో కు సంబంధించిన సమస్యలను డిపిటీఓ కు సమర్పించామని అన్నారు. ప్రధానంగా కుప్పం ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రయాణమైన విజయవాడ, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు బస్సు సర్వీసులను నడపాలని నూతన బస్సులను కేటాయించాలని, చిత్తూరు, తిరుపతి పట్టణాలకు బస్సు సర్వీసులను పెంచాలని, ఆర్టీసీ కాంప్లెక్స్ ను యథావిదంగా వినియోగములోకి తీసుకురావాలని , బస్ షెల్టర్లను ఆధునికరణ చేయాలని ప్రయాణికులకు కూర్చోవడానికి తగు సౌకర్యం కల్పించాలని, దూరప్రయాణం చేసే ఆర్టీసీ బస్సులలో ప్రయానికుల ఎంటర్టైన్మెంట్ కోసం టీవీలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ స్థలమునకు సంబంధించిన ఎంక్రోచ్మెంట్ ను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భరత్ కు సంబంధించిన లేక ద్వారా డిపిటీఓ టి.జితేంద్రనాథ్‌రెడ్డికి సమర్పించడం జరిగింది అని అన్నారు. సమస్యలను పరిగణలోకి తీసుకొని వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని డిపిటీఓ టి. జితేంద్రనాథ్ రెడ్డి హామీ ఇచ్చారు అని మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ తెలిపారు.

అనాది సవానికి దహనం క్రియలు చేపట్టిన కమిషనర్



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పురపాలక సంఘ పరిధిలో కెయం అగ్రహారం ఒకటో వార్డు పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది గతంలో ఎన్నడు లేని విధంగా అనాది శవం దహన క్రియలు చేయడం స్థానికులు కమిషనర్ను హర్షిం చారు విశాలాంధ్ర విలేఖరి స్థానికులతో పలకరించగా కమిషనర్ సేవలు మాకు ఆశ్చర్యంగా కలిగించిందని తల్లి సవాన్ని తనయుడు దహన క్రియలు చేయని ఈ రోజుల్లో అనాది శవాన్ని కమి షనర్ దగ్గరుండి దహన క్రియలు చేయడం మా అందరికీ ఆశ్చర్యాన్ని సంతోషాన్ని కలిగిస్తుందని ఇలాంటి అధికారిమరిన్నిసేవలుప్రజలకుఅందించాలని కోరుకుంటున్నామని స్థానికులు అన్నారు.

బస్సును ఢీకొన్న టెంపో: 13మందికి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : ముందు వెళ్తున్న బస్సును టెంపో వాహనం వెనకనుంచి ఢీకొని 13 మంది గాయపడిన సంఘటన పాకాల మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని నేండగుంట సమీపంలో పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై బెంగళూరు నుండి తిరుపతి వైపు వెళ్తున్న బస్సును తమిళనాడు నుంచి వస్తున్న టెంపో వాహనం వెనుకనుంచి వేగంగాఢీకొట్టింది. ఈ ఘటనలో 13 మంది గాయపడ్డారు సమాచారం తెలిసిన వెంటనే పాకాల సిఐ రాజశేఖర్ , ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై సిఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తూనికలు కొలతల్లో మోసాలు

మోసపోతున్న వినియోగదారులు

కానరాని లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జిల్లా వ్యాప్తంగా తూనికలు కొలతల్లో వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్న సంఘటనలు కోకొల్లలు. వినియోగదారులను తూనికలు, కొలతల పై చైతన్యపరిచి మోసపోకుండా అవగాహన కల్పించవలసిన లీగల్ మెట్రాలజీ విభాగం సిబ్బంది అసలు జిల్లాలో ఉన్నారా? లేరా? అనే అనుమానాలు సర్వత్ర వ్యక్త మవుతున్నాయి. ఫలితంగా వినియోగదారులు ప్రతిరోజ భారీగా నష్టపోవాల్సి పరిస్థితులు కొత్త జిల్లా ఏర్పాటు అయింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల వినియోగదారులు కొలతలు, తునికల పై కనీస అవగాహన కూడా లేకపోవడంతో వ్యాపారులు ఇదే అదనుగా కాటాలలో మాయాజాలం చేయడంతో పాటు, తూనిక రాళ్ళు అడుగు భాగం కొంత అరగదీయడం లేదా తూనిక రాళ్ళుస్థానంలో రాళ్లు ఇతర పరికరాలను ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇక పట్టణాల్లోనూ పరిస్థితి అదేవిధంగా ఉంది. కూరగాయల మార్కెట్లు, చేపల మార్కెట్లు, కొన్ని కిరాణా దుకాణాల్లో అదేవిధంగా పండ్ల వ్యాపారులు తునికల్లో తమ మార్కు చేతివాటం చూపించి వినియోగదారులను నిలువునా ముంచుతున్నారు. జిల్లా పక్కనే ఉన్న శ్రీకాళహస్తి పట్టణం కూడా ఇందుకు మినహాయింపు కాకపోవడం గమనించదగ్గ విషయం.శ్రీకాళహస్తి పట్టణంలో పండ్ల వ్యాపారులు యదేచ్ఛగా తూనికల్లో మోసాలకు పాల్పడడంతో పాటు అనధికారిక తునికరాళ్లను వినియోగిస్తున్నారు. అన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఇదే పరిస్థితి చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్, కొన్ని కిరాణా దుకాణాలు వద్ద ఉన్నప్పటికీ తూనికలు, కొలతల విభాగం సిబ్బంది ఈ ఆరోపణలపై చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. నామ మాత్రంగా తనిఖీల ప్రక్రియ చేపట్టిన ప్పటికి ఎటువంటి చర్యలు లేకపోవడం వినియోగదారులను మరింత ముంచుతోంది. తూతూమం త్రంగా చేపట్టిన ఈ తనిఖీల వలన తునికల్లో మోసాలు మరింత పెరుగు తున్నాయని వినియోగదారుల సంఘాలు విమర్శల వర్షం గుప్పిస్తున్నాయి, తునికరాళ్లను తనిఖీ చేసి అధికారికంగా గుర్తింపు ముద్రలు వేయాల్సిఉండగా, ఇదిఒకప్రహసన ప్రక్రియగా మారిందని వ్యాపార వర్గాలే వ్యంగ్యంగా పేర్కొనడం వీరి నిర్లిప్తతకు నిదర్శ నంగా వినియోగదారులు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా సంబంధిత విభాగం సిబ్బందికి అక్రమార్కుల నుండి తాయిలాలు అందుతుండడమే ఈ ఉదాసీన వైఖరికి కారణమని, ఫలి తంగా వినియోగదారులు బలిపశువులుగా మారుతున్నారని వినియోగదా రులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈవిభాగం పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

రేణిగుంటలో నీటిఎద్దడి నివారనేలక్ష్యం : సర్పంచ్

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట పంచాయతీ లోరానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారనే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపట్టామని సర్పంచ్ నగేషం తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ గుడి, బిస్మిల్లా నగర్ లలో నూతనంగా మూడు తాగునీటి మోటర్ బోర్లను ప్రారంభిం చామ న్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేషం మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ పార్టీ మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి సూచనలతో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా మూడు నూతన మోటర్ బోర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలనిసూచించారు. ఈ కార్యక్ర మంలో వైయస్సార్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఉప్పువెంకట రమణ ,పంచాయతీ సిబ్బందిసుబ్బరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ యువనేత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: వైయస్సార్ పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వైసిపియువనేత పట్టణ ప్రజలకు సుపరిచితుడు యువకులకు నేను న్నానన్న భరోసా కల్పించే నాయకుడు బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య ఉన్న పరిష్కరించే నాయకుడు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా మన్నల ను పొందిన రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ యువ నాయ కులు పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు శుక్రవారం రోజున బాణాసంచలు పేలిచ్చి భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచి పెట్టుకోవడం జరిగింది. అలాగే ఆయన అభిమానులకు పంచి పెట్టడం జరిగింది రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగాఎంపీపీ భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండ లంలో ఎంతోమంది అనాధలకు నేనున్నానంటూ భరోసా కల్పించి బడుగు బలహీన వర్గాల వారికి తనసొంతనిధులతోఅప్పన్నహస్తంఅందించిజన్మదిన వేడు కలు జరుపుకుంటున్న రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నా మన్నారు ఆ దేవదేవుని ఆశీస్సులతో రాజశేఖర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని కోరుకుం టున్నాను అన్నారు ఈకార్యక్రమంలోరాజశేఖర్‌రెడ్డిఅభిమానులువైసీపీయువనాయకులుపాల్గొన్నారు

రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మేనేజ్మె ంట్ స్టడీస్ విభాగం పరిశోధక విద్యార్థి బొడుగు రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన అదే విభాగా నికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య బి. సుధీర్ పర్యవేక్షణలో "ఇం పాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ కమ్యూని కేషన్ టెక్నాలజీ (ఐసిటి) ఆన్‌సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్" అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. రాజేష్‌కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

మౌలిక వసతుల కోసం ఆవేదన చెందుతున్న మహిళలు

కంటిపైన కులుకలేకుండా వనికిస్తున్నదోమలు,పాములు

- కన్నెత్తి చూడని అధిరులు

విశాలాంధ్ర - పుత్తూరుటౌన్: పుత్తూరు మండలం పరిధిలోని పర మేశ్వర మంగళం గ్రామ పంచా యతీలోని దళితవాడలో డ్రైనేజీ శుభ్రంచేయటంలేదు డ్యామేజ్ అయిన డ్రైనేజీనిర్మాణం చేపట్టలేదు త్రాగటానికి ఒక శుభ్రమైన మంచి నీరు లేదు ఏ సమస్యను సర్పంచికి చెప్పినదిలేదు అయినా మండలంలో ఎంపీడీవో అధి కారి ఆమె పనితీరు ఎలా ఉన్నాయో దీన్నిబట్టి అందరూ అర్థం చేసుకోవచ్చు ఏపల్లె లో కూడా సందర్శించి ప్రజల మౌలికవసతుల పైన తెలుసుకున్న పాపం పోలేదు మండలంలో ఉంటున్న ప్రభుత్వం ఇచ్చిన నెంబర్తో విలేకరులు ఫోన్ నెంబర్లు కూడా బిజీటోన్ పెట్టిన ఈ ఎంపీడీవో సమస్యల పైన పరిష్కరిం చకుండా తురుసుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపణ వినిపిస్తున్నాయి అయితే నాయకులు ఎన్నికలవేళ ఓట్ల కోసం వస్తారు మళ్లీ మా గ్రామాన్ని మరి చిపోతారంటూ పరమేశ్వర మంగళం దళితవాడలోని డోక్రా అక్క చెల్లెలు తీవ్ర మైన ఆవేదన గురవుతున్నారని తెలియజేసుకుంటున్న మహిళలు మేము కోరు కునే కోరిక న్యాయబద్ధమైన చట్టబద్ధమైన ప్రతిరోజు డ్రైనేజీని శుభ్రం చేయాలి ఆరు నెలకొకసారి కూడా శుభ్రంచేసిన పాపంలేదు తాగటానికి మంచి నీరు అందటం లేదు పుత్తూరు పట్టణానికి అనుకొని నాలుగు కిలోమీ టర్లు వ్యవధిలో ఎన్హెచ్ రోడ్డులో కాపురం ఉంటున్న మాకే ఈ దుస్థితి అయితే మారు మూల పల్లెలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు పుత్తూరు ఎంపీడీవో నిబదిలీచేసి మౌలికవసతులను మెరుగుపరిచి మాకు మేలు చేయాలంటూ పరమేశ్వర మంగళమహిళలు పేర్కొంటున్నారు. దీనికి సంబంధించిన జిల్లా అధి కారుల స్పందించి తగిన న్యాయంచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డోక్రా అక్కా చెల్లెలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

షార్‌లో నిఘా అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 8వ తేదీ వరకు నిఘా అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 31 నాడు అందరూ ఉద్యోగస్తుల ప్రతిజ్ఞ చేశారు. ఉద్యోగస్తులు అందరికీ ఆటలు పోటీలు నిర్వహించారు. అధికార కార్యకలాపాలలో ఎలా వ్యవహరించాలి అనే విషయం మీద అవగాహన కల్పించారు. శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పోర్టుకి చెందిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జె. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకట రామన్, షార్ సంచాలకులు రాజరాజన్ ప్రసంగించారు. కంట్రోలర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్క్రాప్ కార్మికులకు స్థలాలు కేటాయించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

విశాలాంధ్ర- తిరుపతి : శుక్రవారం ఉదయం 10 గంటలకు తిరుపతి నగర స్క్రాప్ అసోసియే షన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ప్రథమ నగర మహాసభ అల్లా బాషా అధ్యక్షతన గంధమనేని శివయ్య భవన్, బైరాగి పట్టెడ ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళీ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధ కృష్ణ, అధ్యక్షులు కె.కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి స్క్రాప్ కార్మికులకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ కార్మికులకు నగరంలో ఖాళీగా ఉన్న స్థలాలకు 20 నుంచి 30 వేల రూపాయలు బాడుగులు చెల్లించుతున్నారని అన్నారు. వీరందరి బ్రతుకు తెరువు నిమిత్తం నగరంలో ఒక ప్రాంతాన్ని స్క్రాప్ కార్మికులకు కేటా యించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులే వీరందరికీ స్థలాలు కేటాయిస్తే వీరి నుండి వచ్చే మొత్తం కూడా కార్పొరేషన్ కి చెందుతుందని కూడా తెలియపరిచారు. వీరు చేస్తున్న వృత్తి పట్ల కొంత మంది పోలీస్ అధికారులు స్క్రాప్ కార్మికులను కొంత మందినీ దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నాలు ఎన్నోసార్లు జరిగాయని గుర్తు చేశారు. అసంఘటితంగా ఉన్న వీరందరినీ ఐక్యం చేసి వారి న్యాయమైన సమస్యల కొరకు పోరాటాలు నిర్వహిస్తామని ఇకమీదట ఈ కార్మికులపై దాడులు నిర్వహిస్తే ఏఐటీయూసీ ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి యన్ .డి. రవి, నగర అధ్యక్షులు కె. వై. రాజా, జిల్లా సహాయకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సి.హెచ్. శివకుమార్, ఎ. పి.బాల తదితరులు పాల్గొన్నారు.

అందరి సమన్వయంతో సమస్యల పరిష్కారం

త్వరలో మండల, జిల్లా స్థాయిలో కార్యనిర్వాహక కమిటీ - తిరుపతి జిల్లా అగ్రి డీలర్ల సర్వసభ్య సమావేశంలో తీర్మానం

విశాలాంధ్ర - తిరుపతి : నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలోని ప్రతి ఒక్క డీలరు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సమావేశంలో పాల్గొన్న పెద్దలు నిర్ణయించారు. తిరుపతిలోని స్విక్ గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా ఎరు వులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల మొదటి సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న గౌరవ డీలర్లు మాట్లాడుతూ, నూత నంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో నెల్లూరు జిల్లా నుండి 14 మండలాలు, చిత్తూరు జిల్లా నుండి 20 మండలాలు కలిపి 34 మండలాలు ఉన్నాయన్నారు. ప్రతి మండలము నుండి కార్యవర్గ సభ్యులు ఉండాలని, జిల్లా స్థాయిలో ఉన్నవాళ్లు ప్రతిరోజు సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ డీలర్లు అందరికీ సహాయ సహకారాలు అందించాలని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క డీలర్ కు సమస్య వచ్చిన జిల్లాలోని అందరూ డీలర్లు మద్దతుగా నిలవాలని తీర్మానించారు.అనంతరం వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన గౌరవ డీలర్లు ఎం. తిమ్మారెడ్డి, లక్ష్మీనారాయణ, కుమారస్వామినాయుడు, బాబురెడ్డి, వెంకటరమణారెడ్డి,కోటేశ్వరరావు,జిల్లాలోని ఎరువులు పురుగుమందులు, విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

నవంబర్ 25 ఛలో ఢిల్లీ - పార్లమెంట్ మార్చ్ - ఎఐవైయఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలించాలని కోరుతూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ యస్ ఎఫ్) అధ్వర్యంలో నవంబర్25న పార్లమెంట్ మార్చ్ నీ జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25వ తేదీన చలో ఢిల్లీ"పార్లమెంట్ మార్చ్"కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నవంబర్ 25 ఢిల్లీలో జరిగే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో సూళ్లూరుపేట నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎం.వినోద్ , పి. గుణ, నాయకులు బాలు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సూర్య తదితరులు పాల్గొనడం జరిగింది.

చిట్టమూరు ఎంపీడీవోగా శ్రీనివాసులు నియామకం

విశాలాంధ్ర- చిట్టమూరు: చిట్టమూరు మండలం ఇన్చార్జ్ ఎంపీడీవోగా పనిచేస్తున్న మనోహర్‌గౌడ్ సెలువుపై వెళ్లడంతో ఆయన స్థానంలో మండల సూపరింటెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులుకి ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే మండలంలో జరుగుతున్న జగనన్న కాలనీ ఇల్లు పై సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు హౌసింగ్ గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి ఏఈఎస్‌డిసబ్బీర్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ ఇల్లు సమీక్ష నిర్వహించారు సచివాలయ పరిధిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు ఆయా గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన ఇళ్ల నిర్మాణం గురించి ప్రతిరోజు ఎంత వరకు పనులు జరుగుతున్నాయన్న దాని పై వారానికి ఒకసారి ఆన్లైన్ చేయాలని చిట్టమూరు మండలం ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానం సంపాదించాలని జగనన్న ఇళ్ల నిర్మాణంలో అలసత్యం వహిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓపి ఆర్‌డి,పీ ఆర్ వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్ సచివాలయ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

భవననిర్మాణ కార్మికుల 7వ జాతీయమహాసభలను జయప్రదంచేయండి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: భవన నిర్మాణ కార్మిక సంఘం ఏడవ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని వరదయ్యపాలెంలో శుక్రవారం కోటి సిద్దుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులు చలో రాజమండ్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిల్పునిచ్చారు. అనంతరం ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నిరాజ్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని 2018 నుండి పెండింగ్లో ఉన్న క్లైమాక్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 27 28 తేదీలలో రాజమండ్రిలో జరుగు భవన నిర్మాణ కార్మిక సంఘం ఏడవ జాతీయ మహాసభలకు భవన నిర్మాణ కార్మికులు వేలాదిగా వచ్చి, సమావేశాలను జయప్రదం చేస్తారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కార్యదర్శి చంద్రబాబు, తంగవేలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖి బ్యారేజీని పరిశీలించిన గూడూరు ఆర్డీవో కిరణ్

విశాలాంధ్ర - వాకాడు: మండల కేంద్రంలోని స్వర్ణముఖి బ్యారేజీను గూడూరు ఆర్డీవో ఇరిగేషన్ ఈ ఈ తో కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు అనంతరం ఆర్డీఓ ఇరిగేషన్‌శాఖఅధికారులు డిప్యూటీ తాసిల్దార్,వాకాడు ఎంపీడీవో పలు శాఖల అధికారులతో కలిసి బ్యారేజ్ అధిక గృహంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్వర్ణముఖి నదికి ఇటు తుపిలి సప్లై ఛానల్ అటు బాలిరెడ్డి పాలెం స్వర్ణముఖి నదికి పైనుంచి నీరు వస్తున్నందువలన అధికారులు అప్రమత్తంగా ఉండి నీటిని విడుదల చేయాలని సమస్య ఆత్మకంగా స్వర్ణముఖి నది కట్టలు,రహదారులు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పై అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు అధికారులు సూచించిన మేరకు గంగన్నపాలెం లో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిని పరిశీలించి ఈ బ్రిడ్జి మార్గంలో ఏపీ గ్రామాలకు ప్రయాణాలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి, జడ్పిటిసి రౌతు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఈ క్రాఫ్ జాబితాను సరిచూసుకోండి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మండలపరిధిలో రైతుభరోసా కేంద్రాలలో ఉంచిన ఈ క్రాప్ ముసాయిదా జీవితాన్ని రైతులందరూ సరిచూసుకోవాలని నాయుడుపేట అగ్రికల్చరల్ ఆఫీసర్ గణేష్ అన్నారు. గురువారం నుంచి రైతుభరోసా కేంద్రాలలో ఈ గ్రాఫ్ ముసాయిదా జాబితా వివరాలను వ్యవసాయశాఖ సిబ్బంది ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈవివరాలను రైతులకు అధికారులు చదివి వినిపించారని ఆయన తెలిపారు.వీటిలో ఏదైనా సవరణలు ఉంటే రైతు భరోసా కేంద్రాలలో వీ.ఏ.ఏ.లను సంప్రదించాలని ఆయన తెలిపారు మండలవ్యాప్తంగా ఖరీఫ్ లో 4260 ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నట్లు తాము నమోదు చేశామని ఆయన తెలియజేశారు.

డాక్టర్ బొలిగల మస్తాన్‌యాదవ్ రాక

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మన వెంకటగిరి నివాసి డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ రేపుశనివారం నాడు (05-11-2022) వెంకటగిరి మండలం లో పలు గ్రామా లలో పర్యటించనున్నారు. మరుసటి నాడు (06-11-2022) ఆదివారం కలువాయి మండలంలో జడ్పీ హైస్కూల్లో మన డాక్టర్ మస్తాన్ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.అనంతరం మరుసటి నాడు సోమవారం వెంకటగిరిలో అందరికీ అందుబాటులో ఉంటారు.

జలకళతో, ప్రకృతి సోయగాల నడుమ

- పులకిస్తున్న పులికాట్ సరస్సు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆసియా దేశాలలోనే అతి పెద్ద రెండవ ఉప్పునీటి సరస్సుగా పేరుగాంచిన పులికాట్ సరస్సు ఇప్పుడు జలకళతో నిండి ఉంది,600 చదరపు కిలోమీటర్లు ఆంధ్ర ,తమిళనాడు సరిహద్దుల్లో కలిసి విస్తరించి ఉన్న పులికాట్ సరస్సులో ఇప్పుడు ప్రకృతి సోయగాలు ఆకట్టుకుంటున్నాయి, ఇక్కడకు ప్రతి ఏటా వచ్చి చేరే విదేశీయ పక్షులు కూడా వచ్చిఉన్నాయ్, అక్టోబర్ మాసం నుండి పులికాట్ సరస్సుకు వలస పక్షుల రాక మొదలవుతుంది ఆరు నెలల పాటు పక్షులు ఇక్కడే ఉండి సహా జీవనం చేస్తుంటాయి, పులికాట్ సరస్సులో ప్రధానముగా కనిపించే ఫ్లెమింగో పక్షులు,పెలికాన్ పక్షులు తో పాటు మరెన్నో రకాల పక్షులు సరస్సులో విహరిస్తూ,ఇక్కడ దొరికే చేపలను, పీచు ,పాచి ,పురుగులను తింటూ జీవనం సాగిస్తుంటాయి, ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా పక్షులు వచ్చి ఉన్నాయ్, సూళ్లూరుపేట నుండి శ్రీహరికోట కు వెళ్లే రోడ్ కు ఇరువైపులా ప్రకృతి అందాలతో పాటు విదేశీయ విహగాలు సందడి చేస్తున్నాయి,

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

పార్టీ అభ్యర్థుల విజయకేతనం ఎగిరవేద్దాం: ఆనం

విశాలాంధ్ర - వెంకటగిరి : తూర్పు రాయలసీమ పట్టభద్రులు/ ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల్లో.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు నిర్ణయించిన మన పార్టీ అభ్యర్థులుగా పట్టభద్రుల అభ్యర్థిగా పోటీచేస్తున్న పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి,మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్నపర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపుకోసం.వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన బాలా యపల్లి మండల ముఖ్యులతో బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ. 2017 నాటి ఎన్నికల్లో 5937 మంది పట్టభద్రులు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా నమోదై వున్నారని.. .ప్రస్తుతం 2019 నాటికి పట్టభద్రులైన వారిని ఓటర్లు గా రెండింతలు నమోదు పరిచేలా స్థానిక నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని...ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా.. అర్హులైన ప్రతీ పట్టభద్రుల ఓటు నమోదుచేసుకునేలా..తద్వారా..రానున్న ఎన్నికల్లో మన అభ్య ర్థుల ఘన విజయానికి కృషి చేయాలని కోరుతూ.ఆనం రామనారాయణ రెడ్డి నేడు బాలాయపల్లి మండల నేతలకు దిశా నిర్దేశం చేశారు.బాలాయపల్లి మండలంలో ఇప్పటివరకు దాదాపు 639 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా దరఖాస్తు చేసి వున్నారని. ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని అర్హులను గుర్తించి.సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ మరియు స్థానిక అధికారులు.. ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.పార్టీలకు అతీతంగా అందరిని నమోదు చేసే విధంగా సహకరించాలి అన్నారు.

ఆత్మీయుడ్ని కోల్పోయా: ఆనం



విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మండల జడ్పిటిసి సభ్యులు కోలా వెంకటేశ్వర్లు కారు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తన తీవ్ర విచారాన్ని తెలుపుతూ... మాజీ మంత్రివర్యులు వెంక టగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి నేడు ఉప్పరవల్లి గ్రామంలోని వారి నివాసంలో కోలా వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళిఅర్పించారు...ఈ విషాద సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వాలని..వారి కుటుంబానికి తామంతా అండగా వుంటామని ఆనం రామనారాయణ రెడ్డి గారు వోదార్చారు.ఆనం వెంట వెంకటగిరి మునిసిపల్ చైర్ పర్సన్,మండల ప్రజా పరిషద్ అధ్యక్షురాలు,పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు అనంతరంసదరుప్రమాదంలోమరణించినఇదేగ్రామానికి చెందిన దోరేటి రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యంగా ఉండాలని మీకు తోడుగా మేమున్నామని భరోసా ఇచ్చరు.

ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన జడ్పిటిసి

విశాలాంధ్ర - వెంకటగిరి : దక్కిలి మండల జడ్పీటీసీ శ్రీమతి కలిమిలి రాజేశ్వరి రాంప్రసాద్ రెడ్డి నేడు దక్కిలి మండల పరిధిలోని పలుగోడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యా హ్నభోజన పథకాన్ని పరిశీలించి అనంతరం పలుగోడు మరియు మోపూరు సచివాల యలను సందర్శించి సచివాలయల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్ అప్లికేషన్స్ తీసుకోవడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో దక్కిలి మండల అధ్యక్షులు గోను రాజశేఖర్ గారు మరియు సచివాల యం సిబ్బందేతరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానముకు 12,500 నిత్యవసర సరుకులు విరాళం

విశాలాంధ్ర : ఎర్రవారిపాలెం : ఎర్రవారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో వెలిసిన తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు నిత్య అన్నదానముకు బోడెవాండ్లపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు సదాశివరెడ్డి కుమారులు మదన్ మోహన్ రెడ్డి, మల్లికార్జునరెడ్డిలు భక్తిశ్రద్ధలతో ఎంతో మంది తలకోన సిద్దేశ్వర స్వామి దర్శించుకుని ప్రతిరోజు నుంచి అన్నదానముకు వచ్చే భక్తుల కొరకు నిత్యఅన్నదా నముకు 12,500రూపాయల బియ్యము నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

శ్రీనివాసులుకు డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగం పరిశోధక విద్యార్థి మద్దూరు శ్రీనివాసులుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన అదే విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య ఎం. వెంకట రమణయ్య పర్యవేక్షణలో "స్టాటిస్టికల్ ఫజీ ఆప్టిమైజేషన్ ఫర్ స్టోకాస్టిక్ ఫోర్కాస్టింగ్ మోడల్స్" అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. శ్రీనివాసులుకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

పేద ప్రజలు జీవనోపాధి కోల్పోతారు: సిపిఐ

విశాలాంధ్ర - వెంకటగిరి: పట్టణంలో సంచరిస్తున్న ఆవులను శుక్రవారం నాడు మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆవులను పట్టుకొని పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద నుంచి తిరుపతి కాళహస్తి గోశాలలకు తరలించారు ఇది తెలుసుకున్న సిపిఐ నాయకులు ఆవుల తరలింపును అడ్డుకున్నారు ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ వర్గ కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఆవుల యజమానులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గోశాలలకు తరలించడం వల్ల ప్రజల జీవనోపాధి కోల్పోతారని పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి దక్కిలి శివకుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆవుల యజమానులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తరలించడం అన్యాయం ఒక్క అవకాశాన్ని ఇవ్వమని బ్రతిమిలాడిన లెక్క చేయలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కోటమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర -కోట: కోటగ్రామంలో వెలసియున్న శ్రీశ్రీ కోటమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతీ శుక్రవారం దాతల దాతృత్వంతో నిర్వహిస్తున్న ఈ అన్నప్రసాద వియోగ కార్యక్రమంలో భాగంగా ఈ శుక్రవారం కోట గ్రామానికి చెందిన చీకుర్తి పద్మమ్మ, లక్ష్మయ్య,శిరీషా - అనీల్ కు మార్ దంపతులతో పాటు నిత్య శార్వాణి, సాయితేజ ఉభయదా తలుగా వ్యవహరించారు. శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన సుమారు 400 మంది భక్తులు ఈ అన్నప్రసాదన్ని వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఉభయ దాతలను ఆలయధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,లక్ష్మీ కవిత దంపతులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఉభయదా తలను సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు .శ్రీకోటమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి రెడ్డి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఈఅన్నప్రసాదవియోగకార్యక్రమంజరుగుతుందని,ఎంతోమందిదాతలు ముందుకొచ్చి సహకారాన్ని అందిస్తున్నట్లు శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లోనల్లపరెడ్డిజగన్మోహన్‌రెడ్డి,శ్రీషిరిడీ,ఆవుల సుబ్బయ్య, నిరంజన్ రెడ్డి,బాబురావు,చాట్ల సురేష్ బాబు,పన్నగ సాయి,బల్లవోలు సుధాకర్ స్వామి,ప్రకాష్, సాయి,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆనందకర జీవితానికి సహజ యోగ మార్గం

విశాలాంధ్ర - నాయుడుపేట: సహజ యోగ ధ్యానం చేయడం వల్ల మానవాళి ఆనందంగా జీవించవచ్చునని సహజ యోగ ధ్యాన రాష్ట్ర కమిటీ సభ్యులు జీవీఎల్ గుప్తా అన్నారు. మాతాజీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నాయుడుపేటకు చైతన్య రథయాత్ర చేరుకుంది. ఈసందర్భంగా గుప్తా మాట్లాడుతూ, ధ్యాన శిక్షణ తరగతులలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి,ఆత్మవిశ్వాసం,చురుకుదనం అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం చైతన్య రథ యాత్ర ర్యాలీ పట్టణపరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ ధ్యానం సభ్యు లు మునికృష్ణయ్య, సుబ్రహ్మణ్యం,కృష్ణమూర్తి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు నవంబర్ 7లోపు దరఖాస్తు చేసుకోండి : డిఆర్‌ఓ

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటు హక్కు నమోదు కొరకు నవంబర్ 7వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని డిఆర్‌ఓ ఎన్. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరుగా నమోదు కొరకు ఆన్ లైన్ ద్వారా లేదా నేరుగా వ్యక్తిగతంగా కూడా దరఖాస్తును సమర్పించవచ్చునని తెలిపారు.ఓటు హక్కు చాలా విలువైనదని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేకుకోవాలని కోరారు. గత 6 సం.ల కాలం లో 3 సం.ల కాలం హైస్కూల్, కళాశాల, యూనివర్శిటీలలో పని చేసిన అధ్యాపకులు, ఉపాధ్యాయులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 23 నుండి డిసెంబర్ 3 వరకు క్లెయిమ్స్ మరియు అబ్జక్షన్స్‌ను స్వీకరించడం జరుగుతుందని ఆ సమయంలో కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్వీప్ యాక్టివిటీ క్రింద ఓటరు లిస్టును విడుదల చేయడం జరుగుతుందని, 2023 జనవరి 1 నాటికి నాటికి 18 సం.ల వయసు పూర్తి చేసుకునే వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. వివిధ కళాశాలల్లో చదువుతున్న 18 సం.ల వయసు నిండిన వారందరూ ఆన్ లైన్ ద్వారా కూడా తమను ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని డి ఆర్ ఓ ఆ ప్రకటనలో కోరారు.

శ్రీవాణి ట్రస్టు ద్వారా 320 భజన మందిరాల నిర్మాణం

డిసెంబరు నాటికి 84 పూర్తి చేయాలి: టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 320 భజన మందిరాలు నిర్మించనున్నట్టు టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో డిసెంబరు నాటికి 84 భజన మందిరాల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో శుక్రవారం సాయంత్రం ఆయన సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, టిటిడి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సమరసత ఫౌండేషన్ నేతృత్వంలో రెండో విడత 111, మూడో విడతలో 209 భజన మందిరాల నిర్మాణపనులను ఆయన అడిగి తెలుసుకున్నారు. రెండో విడతకు సంబంధించి 84 భజన మందిరాల పనులు జరుగుతున్నాయని, మిగిలినవి డాక్యుమెంటేషన్ స్థితిలోనే ఉన్నాయని, వీటి పనులు వేగవంతం చేయాలని ఆయన కోరారు. మూడో విడతలోని 209 భజన మందిరాల స్థల సేకరణ పనులు పూర్తి చేసి త్వరలోనే వాటి నిర్మాణపనులు కూడా ప్రారంభించాలన్నారు. రెండో విడతలో పూర్తికానున్న 111 భజన మందిరాలకు విగ్రహాలను సిద్ధం చేయాలని సిఇని ఆదేశించారు. వీటిలో అర్చకులుగా పనిచేయబోయేవారికి శ్వేతలో అర్చక శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్కీమ్ వేదపారాయణదారులు తమ పరిధిలోని భజన మందిరాలను సందర్శించేలా చూడాలన్నారు. వీటికి ధూపదీప నైవేద్యాల కోసం టిటిడి సహకారం అందిస్తుందని చెప్పారు. భజన మందిరాల నిర్మాణానికి ఏర్పాటుచేసిన కమిటీ త్వరగా పరిశీలన జరిపి నివేదిక అందించాలని కోరారు. నిర్మాణం ప్రారంభం కాని ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించి నిర్మాణాలు ప్రారంభించాలన్నారు.జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సమరసత ఫౌండేషన్ అధ్యక్షులు తాళ్లూరి విష్ణు, కార్యదర్శి పాకాల త్రినాథ్, సంయుక్త కార్యదర్శికోటసునీల్‌కుమార్, సింహపురిజోన్‌సహ కన్వీనర్ కె.రెడ్డెప్పరావు, ప్రతినిధులు వెంకటేశ్వరరెడ్డి, ఆదిత్య పాల్గొన్నారు.

తపాలా శాఖ ఆన్ లైన్ సేవలను వినియోగించుకోవాలి

కార్యాలయాలకు రాకుండానే అందుబాటులో ఆన్ లైన్ సేవలు

పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ఎస్ విపికే కుమార్

విశాలాంధ్ర - గూడూరు : ప్రైవేట్ ఆన్లైన్ సేవలకు దీటుగా తపాలా శాఖ ఆన్లైన్ సేవలను రూపొందించిందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని గూడూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఎస్ఎస్ విపికె. కుమార్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అభివృద్ధి కోసం అవినీతి నిరోధక రహిత భారతదేశం అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేత విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం గూడూరు ప్రధాన తపాలా శాఖ పోస్టల్ శాఖ కార్యాలయంలో సూపరిండెంట్ మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. బ్యాంక్ సదుపాయం లేని ప్రాంతాలలో పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా (ఐపిపిబి) ప్రారంభించి ఆన్లైన్ సేవలను పొందవచ్చున్నారు. పోస్టల్ ఖాతాలలో నిర్వహించే ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మొబైల్ నంబర్ కి మెసేజ్ లు కూడా వస్తాయని తెలిపారు. అధిక వడ్డీ రేట్లు గల పోస్టల్ స్కీమ్స్, బాలికల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన సుకన్య సమృద్ధి యోజన పథకం అందరూ సద్వినియోగపరచు కోవాలని ఆయన కోరారు. 399 రూపాయలతో ప్రమాద బీమా చేసుకున్నవారు పది లక్షల రూపాయల వరకూ బీమా పొందవచ్చున్నారు . ఫోన్ పే తరహాలో డాక్ పే యాప్ తో సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఐపిపిబి ఖాతాదారులు వేలిముద్రలతో బ్యాంకు ఖాతాల నుంచి నగదు లావాదేవీలు చేసుకోవచ్చన్నారు. తపాలా శాఖ అందిస్తున్న ఆన్ లైన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గోవింద నాయక్, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం. ఎండీ. రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు ప్రాథమిక హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంను న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు నిర్వహించారు. శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని టీ.జీ.పి.కాలనీలో ఉన్నటీవంటీప్రభుత్వ వెనుకడిన తరగతుల బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు వారి ప్రాథమిక హక్కులు, విధులు, బాల్య వివాహాల నిర్మూలనపై న్యాయవాదులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పిల్లలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తారని తెలిపారు. అదేవిధంగా వీరికి ఏమైనా సమస్యలు ఉన్న ఒక అర్జీపై సీనియర్ సివిల్ జడ్జి పేరు మీద అందించిన, ఆసమస్యను పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. వారికి సమస్యవుంటే 100 ఫోన్ నెంబర్ గాని, 15100 ఫోన్ నెంబర్ గాని తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి. అరుణ్ కుమార్, వి.కె.ఎం.ప్రజ్ఞశ్రీ, పారా లీగల్ వాలంటరీలు, హాస్టల్ ఇంచార్జ్ ఎన్. విజయ కుమారి పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లతోనే ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు పనుల పురోగతిని శుక్రవారం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి మాస్టర్ ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. సుమారు 12 రోడ్లను గుర్తించి పనులు వేగవంతం చేశామన్నారు. తమ సిబ్బంది ఇప్పటికే సర్వే చేసి, స్థలాలు కోల్పోయే వారికి టిడిఆర్ బాండ్లు కూడా ఇస్తున్నామన్నారు. ఏదైనా నగరం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ఉంటేనే సాధ్యమన్నారు. ఎక్కువ ఇబ్బందులు లేని రోడ్లను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. భూమి కోల్పోయే వారికి ఇంకా కొంతమందికి బాండ్లు ఇవ్వాల్సి ఉందని, ఆ రోడ్ల పనులు కూడా వేగవంతం చేస్తామన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ సునీత, ఏసిపి బాల సుబ్రమణ్యం, సర్వేయర్లు దేవేంద్ర, మురళీకృష్ణ, ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీ లు ఉన్నారు.

తిరుపతిలో ఆర్ ఆర్ ఫ్యాషన్ ఫ్యాక్టరీ

విశాలాంధ్ర - తిరుపతి: ప్రముఖ రిటైలర్ రిలయన్స్ రిటైల్ తన సరికొత్త ఫ్యాషన్ స్టోర్ ఫార్మాట్ ఫ్యాషన్ ఫ్యాక్టరీని తిరుపతిలో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వద్నాలుగో ఫ్యాషన్ ఫ్యాక్టరీ స్టోర్ అన్నమయ్య సర్కిల్ సమీపంలో ప్రారంభమైందని రిలయన్స్ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. ఇది ఒక షాపర్స్ హబ్ గా వుంటుందని, ఫ్యాషన్ ఫ్యాక్టరీ గొప్ప ధరలకు అంతర్జాతీయ, జాతీయ ఫ్యాషన్ బ్రాండ్లతో కూడిన భిన్నమైన అసార్ట్ మెంటన్నారు. ఇది 'బ్రాండ్స్ ఫర్ లెస్'ను అందించే వన్ స్టాప్ షాపింగ్ గమ్యస్థానంగా 20 నుంచి నుంచి 70 శాతం వరకు రాయితీలతో అత్యుత్తమ బ్రాండ్లు ఇక్కడ ఉంటాయన్నారు. తిరుపతి మల్టీ బ్రాండ్ ఫ్యాషన్ స్టోరు 26,000 చదరపు అడుగుల విశాలమైన విస్తీర్ణంలో విస్తరించిన ఫ్యాషన్ ఫ్యాక్టరీ లో లెవిస్, పెపె, క్రోకడైల్, స్పైకర్, స్కెచర్స్, ప్యూమా, క్రోక్స్, లీ కూపర్, బఫెలో, విశుద్ధ్, హూర్, పార్క్ అవెన్యూ, సృష్టి, వీఐపీ, స్కైబ్యాగ్స్, జాన్ ప్లేయర్స్, పీటర్ ఇంగ్లాండ్, రేమండ్స్ మొత్తం కుటుంబానికి 20,000కు పైగా శైలుల ఎంపికలుంటాయని చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చాలి

గోమూత్రం, గోమయంతో భూసారాన్ని పెంచాలి - భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో భక్తులకు అన్నప్రసాదాలు: టిటిడి ఈవో

- శ్వేతలో ప్రకృతి వ్యవసాయ రైతులతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర- తిరుపతి : టిటిడి ఉచితంగా అందిస్తున్న గోవులను చక్కగా పోషించుకుని గోమూత్రం, గోమయంతో భూసారాన్ని పెంచాలని, ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలని టిటిడి ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి కోరారు. తిరుపతిలోని శ్వేత భవనంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 24 జిల్లాల నుండి విచ్చేసిన ప్రకృతి వ్యవసాయ రైతులతో ఈవో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గతేడాది అక్టోబరులో ముఖ్యమంత్రివర్యులు తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు విచ్చేసినపుడు వారి సమక్షంలో రాష్ట్ర రైతు సాధికార సంస్థ, మార్క్‌ఫెడ్‌తో టిటిడి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. శ్రీవారి ప్రసాదాల తయారీకి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించేందుకు రైతు సాధికార సంస్థ గుర్తించిన రైతుల నుండి మార్క్‌ఫెడ్ పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి టిటిడికి అందించాలని, తద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు గతేడాది మొదటి విడతగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 2500 టన్నుల శనగలను కొనుగోలు చేశమన్నారు. వీటిని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ ఐటిసి ప్రయోగశాలలో పరీక్షించగా ఎలాంటి రసాయన అవశేషాలు లేనట్టు గుర్తించారని తెలిపారు. ఈ ఏడాది మరో 12 రకాల ఉత్పత్తులు కలిపి దాదాపు 16 వేల టన్నులు సేకరించాలని టిటిడి బోర్డు నిర్ణయించిందని, ఈ మేరకు రైతు సాధికార సంస్థకు లేఖ ద్వారా తెలియజేశామని చెప్పారు. రానున్న కాలంలో భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు టిటిడికి అవసరమైన అన్ని వంట సరుకులను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించినవే కొనుగోలు చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు ఇప్పటివరకు రెండు వేలకు పైగా గోవులు, ఎద్దులను ఉచితంగా అందించామని వెల్లడించారు. రైతు సాధికార సంస్థ వైస్ ఛైర్మన్ శ్రీ విజయకుమార్ మాట్లా డుతూ టిటిడికి అవసరమైన ఉత్పత్తులను పండించేందుకు ప్రకృతి వ్యవసాయ రైతులను గుర్తించి, పంటకాలంలో ఎలాంటి రసాయన పురుగుమందులు వాడకుండా పర్యవేక్షిస్తున్నా మని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులు పండించిన ఉత్పత్తుల శాంపిళ్లను పరీక్షించగా ఎలాంటి రసాయన అవశేషాలు లేవని, నిపుణులు సైతం ఆశ్చర్యపోయారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉంటే 10 శాతం అదనంగా టిటిడి చెల్లిస్తోందని, అదేవిధంగా మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా ఉంటే మార్కెట్ ధరపై 15 శాతం అదనంగా చెల్లిస్తామని టిటిడి ఒప్పందం చేసుకుందన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు టిటిడి ముందుకు రావడం అభినందనీయ మన్నారు.మార్క్‌ఫెడ్ ఎండి శ్రీ పిఎస్.ప్రద్యుమ్న మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయ రైతులు దళారుల కారణంగా నష్టపోకుండా మార్క్‌ఫెడ్ పూర్తి పారదర్శకంగా వారి పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి త్వరితగతిన సొమ్ము చెల్లిస్తున్నట్టు తెలిపారు. సిఎం యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రకృతి వ్యవసాయ రైతులతో లావాదేవీలు నిర్వహిస్తామన్నారు.

టిటిడికి అవసరమైన ఉత్పత్తులను సంవత్సరం పొడవునా సరఫరా చేయాల్సి వస్తుందని, ఇందుకోసం రైతుల నుండి ఎప్పటికప్పుడు కొనుగోలుచేసి నిల్వ ఉంచుకుంటామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులకు 15 రోజుల్లోపు పంట కొనుగోలు సొమ్ము చెల్లిస్తున్నామని తెలియజేశారు.ముందుగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రకృతి వ్యవసాయ రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంచి దిగుబడులు సాధించిన రైతులను టిటిడి ఈవో ఇతర అధికారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో సదా భార్గవి, రైతు సాధికార సంస్థ సిఈవో రామారావు, టిటిడి మార్కెటింగ్ జిఎం సుబ్రహ్మణ్యం, సిఎస్ఏ రీజనల్ కౌన్సిల్ చంద్రకళ,ఐటిసిల్యాబ "శాస్త్రవేత్తడా .కె.సత్యనారాయ మూర్తి,గోశాలడైరెక్టర్‌డాక్టర్ హరనాథరెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, డెప్యూటీ ఈవో పద్మావతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్నాన ఘట్టాలు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి సమీపంలో గల స్వర్ణముఖినదిలో గల స్నాన ఘట్టాలను శుక్రవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. కార్తీకమాసం కావడంతో స్వర్ణముఖినదిలో స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని... అక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆలయ, పురపాలక సిబ్బంది సంయుక్తంగా స్నాన ఘట్టాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈ మురళీధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, శానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, శానిటరీ సూపర్ వైజరు శ్రీకాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగకుండా పోరాడే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందామని రిటైర్డ్ ప్రొఫెసర్, సీఐటీయూ నాయకులు ఎస్ఎమ్ షరీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలకు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్(పీడీఫ్) అభ్యర్థులుగా పి. బాబురెడ్డి(ఉపాధ్యాయ), మీగడ వెంకటేశ్వర రెడ్డి(పట్టభద్రులు) పోటీ చేస్తున్నారని తెలిపారు. వారి గెలుపుకు ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు శ్రమించాలని కోరారు. పెద్దల సభలో పీడీఫ్ ఎమ్మెల్సీల నేపథ్యాన్ని, వారి అవసరాన్ని ప్రజలకు విశదీకరించాలని సూచించారు. అంతకంటే ముందు ఈ నెల 7వ తేదీ లోగా పట్టభద్రులను, ఉపాధ్యాయులను పూర్తి స్థాయిలో ఓటర్లుగా చేర్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య ఓటర్ల నమోదు, పీడీఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుపై మాట్లాడారు. నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, కుమార్, శివ కుమార్, సురేష్, వెలివేంద్రం, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక మాస శుద్ధ ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు చేశారు అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణీ ప్రకాష్ శర్మ సత్యనారాయణ స్వామి వ్రతం కథ విశిష్టతను భక్తులకు వివరించారు. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వరలక్ష్మీ వ్రతం పూజలో ఎంపీటీసీ మంజుల మున స్వామి, భక్తులు పాల్గొన్నారు. జాంద్రపేట మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు కేదారేశ్వర నోములు నిర్వహించారు. దేవళంపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులుపూజలలో పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లు 7 లోగా నమోదుకు దరఖాస్తు చేయించాలి:ఆనం

విశాలాంధ్ర-వెంకటగిరి : తూర్పు రాయలసీమ పట్టభద్రులు/ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల్లో మొట్ట మొదటి సారిగా పోటీ చేయబోతున్న.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా....వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన వెంకటగిరి మునిసిపాలిటీ మరియు వెంకటగిరి మండల పరిధి లోని ముఖ్యులతో వెంకటగిరి మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు వెంకటగిరి శాసన సభ్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు సమీక్షించారు...ఈ సందర్భంగా ఆనం మాట్లా డుతూ... 2017 నాటి ఎన్నికల్లో 5937 మంది పట్టభద్రులు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా నమోదై వున్నారని...ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం 5716 మాత్రమే దరఖాస్తు చేసి వున్నారని...ప్రస్తుత మార్గదర్శకాల మేరకు 2019 నాటికి పట్టభద్రులైన వారిని ఓటర్లు గా నమోదు చేయాల్సి ఉన్నందున..అర్హులైన ప్రతి ఒక్కరినీ దరాకాస్తు సమర్పించేలా స్థానిక అధికారులు, నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని...ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత సమయం లోగా. .అర్హులైన ప్రతీ పట్టభద్రుల/ఉపాధ్యాయ వర్గాల ఓటు నమోదు చేసుకునేలా.. తద్వారా..రానున్న ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రకటించిన అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని ... ఆనం రామనారాయణ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు .పార్టీలకు అతీతంగా అందరిని నమోదు చేసే విధంగా సహకరించాలని కోరారు

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నీరాజనం పలుకుతున్న ప్రజలు

విశాలాంధ్ర- తిరుపతి : అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వర్తింపచేయడం కోసమే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్,37వ డివిజన్ బొమ్మగుంట, పట్నాలు వీధిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి,మేయర్ డాక్టర్ శిరీష, ఉప మేయర్ ముద్ర నారాయణ, డివిజన్ కార్పొరేటర్లు రేవతి, గీతా, రామస్వామి వెంకటేశ్వర్లు, కల్పన, గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, వైయస్సార్సీపి నాయకులు దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, బొమ్మగుంట రవి, దాము,రవి రాయల్, యాదవ్ కృష్ణ, బాలసుబ్రమణ్యం,నగర పాలక అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.త్రాగునీరు,డ్రైనేజీ,మురుగు కాలువల పరిశుభ్రత,ఫాగింగ్ చేయాలని, పెన్షన్,ఇంటిస్థలాలు ఇప్పించాలని స్థానికులు కోరగా,వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఎమ్మెల్యే అదేశించి, పరిష్కరించారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం ఉదయం ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని చెన్నై శంకర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించుకోగా ఇందులో కంటి ఆపరేషన్ లకు డాక్టర్ మురళి ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరినీ ఆదివారం సాయంకాలం ప్రత్యేక వాహనంలో చెన్నై శంకర్ నేత్రాలయనికి తరలించి కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. కంటి ఆపరేషన్ లకు ఎంపిక కాబడిన వారికి భోజన వసతి కల్పించడం జరుగుతుందని క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ యాదవ్ తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపిక కాబడిన వారు వారి వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తట్ట బెడ్ షీట్ తీసుకు రావాలని తెలిపారు.

ఘనంగా వైసీపీ యువనేత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: వైయస్సార్ పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వైసిపియువనేత పట్టణ ప్రజలకు సుపరిచితుడు యువకులకు నేను న్నానన్న భరోసా కల్పించే నాయకుడు బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య ఉన్న పరి ష్కరించే నాయకుడు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా మన్నల ను పొందిన రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ యువ నాయ కులు పట్టణ ంలోని గోకుల్ సర్కిల్ నందు శుక్రవారం రోజున బాణాసంచలు పేలిచ్చి భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచి పెట్టుకోవడం జరిగింది. అలాగే ఆయన అభిమానులకు పంచి పెట్టడం జరిగింది రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భ ంగాఎంపీపీ భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండ లంలో ఎంతోమంది అనాధలకు నేనున్నానంటూ భరోసా కల్పించి బడుగు బలహీన వర్గాల వారికి తనసొంతనిధులతో అప్పన్న హస్తంఅందించిజన్మదిన వేడు కలు జరుపుకుంటున్న రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నా మన్నారు ఆ దేవదేవుని ఆశీస్సులతో రాజశేఖర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని కోరుకుం టున్నాను అన్నారు ఈకార్యక్రమంలోరాజశేఖర్‌రెడ్డి అభిమానులు వైసీపీయువనాయకులుపాల్గొన్నారు